# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12గురువారం 12 డిసెంబర్ 2024

Digital Edition




# రాజ్‌నాథ్‌కు రాహుల్ వినూత్న గిఫ్ట్

ప్రజా గొంతుక డెస్క్ పార్లమెంటు సమావేశాల్లో పలు అంశాలపై చర్చకు పట్టుబడుతూ విపక్ష సభ్యులు, బీజేపీ మధ్య ఓవైపు ప్రతిష్ఠంభన కొనసాగుతుండగా, మరోవైపు పార్లమెంటు ఆవరణలో కాంగ్రెస్ నేతలు 'అదానీ' అంశంపై చర్చ జరపాలంటూ వినూత్న రీతిలో నిరసనలు కొనసాగిస్తున్నారు.ఇందులో భాగంగా కాంగ్రెస్ నేతలు బుధవారంనాడు పార్లమెంటు వెలుపల నిలబడి సభలకు హాజరవుతున్న బీజేపీ నేతలకు త్రివర్ణ పతాకం, గులాబీలు అందించారు. ఆ సమయంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అక్కడకు రావడంతో రాహుల్ గాంధీ వేగంగా వెళ్లి ఆయన చేతికి త్రివర్ణ పతాకం, గులాబీ అందించారు. రక్షణమంత్రికి రాహుల్ గులాబీ ఇవ్వడం అంతా ఆసక్తిగా వీక్షించారు.అదానీ' అంశంపై పార్లమెంటులో చర్చకు కాంగ్రెస్ పట్టుబడుతుండగా, కాంగ్రెస్-సోరోస్ సంబంధాలను బీజేపీ నిలదీస్తోంది. దీంతో సభా కార్యక్రమాలకు సజావుగా ముందుకు సాగడం లేదు. దీంతో అదానీ అంశంపై చర్చ జరపాల్సిందేనంటూ కాంగ్రెస్ సహా విపక్ష ఎంపీలు పార్లమెంటు వెలుపల వినూత్న నిరసనలు సాగిస్తున్నారు. సోమవారంనాడు ఎంపీలు మోదీ, అదానీ మాస్కులు ధరించగా వారితో విపక్ష నేత రాహుల్ ఇంటర్వ్యూ చేశారు. మంగళవారం సైతం ప్రధాని, అదానీ క్యారికేచర్లు ఉన్న బ్యాగులు ధరించి కాంగ్రెస్ నేతలు నిరసన తెలిపారు. 'మోదీ అదానీ భాయ్ భాయ్' అనే నినాదం బ్యాగులపై ముద్రించారు.కాగా, జాతీయ జెండా, గులాబీలతో నిరసన తెలపడంపై కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ వివరణ ఇచ్చారు. ఇతర విషయాల కంటే దేశం చాలా ముఖ్యమైనదని బీజేపీ నేతలకు తెలియజెప్పేందుకే వారికి జాతీయ జెండాలు ఇచ్చినట్టు చెప్పారు.



# రూ.1000 కోట్ల క్లబ్‌లో 'పుష్ప 2'..

ప్రజా గొంతుక డెస్క్ ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద 'పుష్ప' హవా కొనసాగుతోంది. భారీ వసూళ్లతో దూసుకెళుతున్న ఈ సినిమా తాజాగా ఇది రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరింది.విడుదలైన 6 రోజుల్లోనే రూ.1002 కోట్లు (గ్రాస్) వసూలు చేసింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. 'బాహుబలి 2', 'ఆర్‌ఆర్‌ఆర్', 'కల్కి 2898 ఏడీ' తర్వాత ఇంతటి భారీ వసూళ్లు రాబట్టిన తెలుగు చిత్రం ఇదే కావడం విశేషం. అయితే, విడుదలైన ఆరు రోజుల్లోనే రూ.1000 కోట్లకుపైగా కలెక్ట్ చేయడం భారతీయ సినీ చరిత్రలో రికార్డు. తొలి రోజు అత్యధిక వసూళ్లు (రూ. 294 కోట్లు) సాధించిన ఇండియన్ ఫిల్మ్‌గానూ 'పుష్ప 2' రికార్డు నెలకొల్పిన సంగతి తెలిసిందే.అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ తెరకెక్కించిన చిత్రం 'పుష్ప 2 ది రూల్' 2021లో విడుదలైన 'పుష్ప: ది రైజ్'కు సీక్వెల్‌గా ఇది రూపుదిద్దుకుంది. రష్మిక కథానాయిక. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై దీనిని నిర్మించారు. దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు అందించారు. భారీ అంచనాల మధ్య డిసెంబర్ 5న ఇది విడుదలైంది. అల్లు అర్జున్ యాక్టింగ్ అద్భుతంగా ఉందని సినీ ప్రియులు, ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ముఖ్యంగా గంగమ్మ తల్లి జాతర సీక్వెన్స్‌లో ఆయన ప్రదర్శన అదరహో అంటున్నారు.

# తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జితేందర్ రెడ్డి






ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణాఒలింపిక్ అసోసియేషన్ ఎన్నికలు ముగిశాయి. ఈ అసోసియేషన్ అధ్యక్షుడిగా ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి గెలుపు ఢంకా మోగించారు. ప్రత్యర్థి చాముండేశ్వరీనాథ్ మీద ఆయన విజయం సాధించారు.విక్టరీ కొట్టిన అనంతరం ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడిన జితేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం సంతోషంగా ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం క్రీడలను నిర్వీర్యం చేసిందని సీరియస్ అయ్యారు. హైదరాబాద్ వేదికగా అంతర్జాతీయ స్థాయి క్రీడలు నిర్వహిస్తామని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీపై హడావుడి మాత్రమే చేసిందని విమర్శించారు జితేందర్ రెడ్డి. గతంలో తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ హోదాలో కొందరు చీడపురుగులు ఉన్నారని దుయ్యబట్టారు. యువత మత్తుకు బానిస కాకుండా క్రీడల వైపు వచ్చేలా చేస్తామని జితేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో నూతన క్రీడా పాలసీని ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు.

# వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి..



ప్రజా గొంతుక డెస్క్ వరంగల్ నగర అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనలో అక్కడి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అనేక హామీలు ఇచ్చారని చెప్పారు.నేపథ్యంలో ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని వరంగల్ నగర అభివృద్ధి పనులను యుద్ధ ప్రతిపాదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధిపై బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో వరంగల్ జిల్లా మంత్రులు కొండా సురేఖ, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా వరంగల్ నగర అభివృద్ధి, ఐఆర్ఆర్, ఓఆర్ఆర్, భద్రకాళి చెరువు, విమానాశ్రయం తదితర అంశాలపై చర్చించారు.ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రతి ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌లను త్వరితగతిన తయారు చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని సూచించారు. వరంగల్ నగరంలో నిర్మించే రింగ్ రోడ్డు జాతీయ రహదారులకు కనెక్టివిటీ ఉండేలా చూడాలని, ఈ ప్రాజెక్టుకు భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని తెలిపారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణను యుద్ధప్రాతిపదికన భద్రకాళి చెరువు శుద్దీకరణపనులను వేగవంతంగా చేపట్టాలన్నారు.


# తెలంగాణ ఉద్యమంలో రేవంత్‌ది ద్రోహ చరిత్రే



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ఉద్యమంలో రేవంత్ రెడ్డిది ద్రోహ చరిత్రేనని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. బుధవారం సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రేవంత్ రెడ్డి తెలంగాణ గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందన్నారు. ఆయన చరిత్రలో ఏ రోజు జై తెలంగాణ అనలేదు, ఉద్యమంలో పాల్గొనలేదని గుర్తు చేశారు. డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటన రావడానికి కేసీఆరే కారణమన్నారు. ఎవరి దయతోనో ప్రకటన వచ్చిందని సీఎం చెబుతున్నారని, అది తెలంగాణ ఉద్యమం, అమరులను అవమాన పరచడమేనని మండిపడ్డారు. తెలంగాణకు నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీనే అన్నారు. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టకపోతే తెలంగాణ అనే మాటే లేదు కదా.. ఆ రోజు అసెంబ్లీలో తెలంగాణ అనే పదమే నిషేధించారని గుర్తుకు తెచ్చారు. 50 ఏళ్ల కాంగ్రెస్, 16 ఏళ్ల టీడీపీ పాలనలో తెలంగాణ అనే పదం లేకుండా చేశారన్నారు. కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉండి ఢిల్లీలో 32 రాజకీయ పార్టీలను ఒప్పించి తెలంగాణకు అనుకూలంగా లేఖలు తెప్పించారనే విషయం తెలుసుకోవాలన్నారు.

# కేసులు కొత్తమే కాదు మాకు అక్రమ కేసులకు భయపడేది లేదు

జైలు నుండి విడుదలైన నర్సంపేట బి ఆర్ఎస్ నాయకులు ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 11 నర్సంపేట



కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో పెట్టించిన అక్రమ కేసులతో జైలు పాలై గత 5 రోజులుగా జైలు జీవితం గడిపినిన్న సాయంత్రం జైలు నుండి విడుదలైన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సంపేట మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ,1వ వార్డు కౌన్సిలర్ దేవోజు సదానందం,నర్సంపేట రూరల్ మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు కడారి రవి,పట్టణ ప్రధాన కార్యదర్శి వెన్నుముద్దల శ్రీధర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్స్ మండల శ్రీనివాస్,పెండం వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మద్దెల సాంబయ్య, పైసా ప్రవీణ్, పెరుమండ్ల రవి, కొమ్ముల కరుణాకర్.ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయంగా ఉండాల్సిన పోలీసులే అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం దారుణం అని అన్నారు.ఇలాంటి అక్రమ కేసులకు భయపడేది లేదు ఆన్నారు.నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ. మునుముందు ప్రజల కోసం ప్రజాక్షేత్రంలో ఇంకా ఎలాంటి పోరాటాల కైనా సిద్ధంగా ఉంటామని తెలిపారు.అక్రమ కేసులను న్యాయపరంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు

# వసతి గృహాల్లో అన్ని సౌలతులు కల్పిస్తాం: కె.ఎల్.ఆర్

మహేశ్వరం పట్టణంలో మోడల్ స్కూల్ సహా ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ సందర్శన.
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 11 చిక్కిరి శ్రీకాంత్




ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లల్లో విద్యార్థులకు అన్ని సౌలతులు కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ఇవాళ మహేశ్వరం పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. ఈసందర్భంగా మోడల్ స్కూల్, టి జి టి డబ్ల్యు యు ఆర్ జె సి ( బాయ్స్) వసతి గృహాలను పరిశీలించారు.మంచి విద్యను అందించి ప్రపంచ స్థాయి నైపుణ్యలతో విద్యార్థులను తీర్చిదిద్దాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని కిచ్చెన్నగారు తెలిపారు.చదువుకు మించిన గొప్ప ఆయుధం మరొకటి లేదని.. పేదరికం పోవాలన్నా మంచి విద్య ఉండాలని విద్యార్థులకు కె ఎల్ ఆర్ సూచించారు.ఈ సందర్భంగా డ్రైనేజీ, వాటర్, లైట్స్, ఫర్నిచర్, సీసీ కెమెరాలు సహా ఇతర వసతులు కల్పించాలని స్కూల్ టీచర్స్... కె.ఎల్.ఆర్ కు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అన్ని వసతులు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అరుణోదయ 50 వసంతాల సభలను జయప్రదం చేయండి

-అరుణోదయ జాతీయ అధ్యక్షులు విమలక్క -ఓయూ జేఏసీ నాయకులు దరువు అంజన్న
కుత్బుల్లాపూర్ డిసెంబర్ 11( ప్రజా గొంతుక )



అణగారిన వర్గాల అభ్యున్నతికై పోరాటం సమ సమాజ స్థాపన కోసం గత యాభై సంవత్సరాల నుండి అరుణోదయ ఎనలేని పోరాటం చేస్తుందని, ప్రాచ్చాతికరణను, కార్పోరేటీకరణను వ్యతిరేకిస్తూ అనుదినం ఆటపాటల ద్వారా జనాన్ని మేల్కొల్పుతోందని అరుణోదయ సంస్కృతి సమాఖ్య జాతీయ అధ్యక్షురాలు విమలక్క అన్నారు.డిసెంబర్ 14,15 తేదీలలో హైదరాబాదులో జరిగే అరుణోదయ 50 వసంతాల సభలను విజయవంతం చేయాలని కోరారు. ఓయూ జేఏసీ , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమంలో అరుణోదయ పాత్ర ఎంతో గొప్పదని తెలంగాణ పల్లె పల్లెలో తిరిగి ప్రతి గడపగడపను తాకి ప్రజా ఉద్యమాన్ని ఉవ్వెత్తిన లేపిన ఘనత అరుణోదయ దని కొనియాడారు. ఈ సందర్భంగా గాజులరామారంలో కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ మల్సూర్, రమేష్ పోతుల, ప్రజా సంఘాల నుండి శ్రావణి శ్రీనివాస్,సునీత, సూర్యనారాయణ, అర్చన, పాత్రికేయులు శ్రావణ్, బాలరాజ్, సాయిరాజ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే సమస్యలపై పార్లమెంట్ లో ప్రస్తావించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య.

కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ డివిజన్ సహా పలు సమస్యలపై ప్రశ్నించిన ఎంపీ
ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి




నష్కల్ నుండి హసన్ పర్తి మరియు నష్కల్ నుండి చింతలపల్లి బైపాస్ రీ అలైన్మెంట్ జరగాలని కోరిన ఎంపీ డా.కడియం కావ్య రైతులకు నష్టం జరగకుండా చూడాలన్న ఎంపీ డా. కడియం కావ్య కాజీపేటలో అదనపు ఫ్లాట్ ఫామ్ లను ఏర్పాటు చేయాలని ఎంపీ డా.కడియం కావ్య డిమాండ్లోక్ సభ ప్రశ్నోత్తరాల సమయంలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కాజీపేట రైల్వే డివిజన్ బైపాస్ లైన్ అలైన్ మెంట్ ఫ్లాట్ ఫామ్ ల విస్తరణ తదితర అంశాలపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్ లో ప్రశ్నించారు. వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ప్రశ్నలకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సమాధానమిచ్చారు. కాజీపేట లో రైల్వే వ్యాగన్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ సమగ్ర ఇంజిన్, కోచ్, వ్యాగన్ ల ఉత్పత్తి యూనిట్ గా అభివృద్ధి చేస్తున్నామని కేంద్ర మంత్రి వివరించారు. రాష్ట్ర విభజన చట్టం లో ఇచ్చిన హామీ మేరకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మిస్తున్నారా అని ఎంపీ డాక్టర్ కావ్య నేరుగా వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ ప్రస్తుతం రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ లు అన్ని రకాల మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ లు గా అభివృద్ధి పరుస్తున్నామని కాజీపేట మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ లో సమగ్ర కార్యాచరణతో కూడిన పరిశ్రమను డెవలప్ చేస్తున్నామన్నారు. రైల్వే డివిజన్ ఏర్పాటు పై ఎంపీ వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ గత ప్రభుత్వాలు విడుదల చేసిన నిధులతో పోలిస్తే ప్రస్తుతం 5 వేల కోట్ల పై చిలుకు నిధులు తెలంగాణ రాష్ట్రానికి రైల్వే పనులకోసం కేటాయించామని రైల్వే అభివృద్ధి విస్తరణ ప్రస్తుతం సునాయాసంగా జరుగుతున్నందున ఆ అంశం ఆలోచించటం లేదన్నారు. బైపాస్ రైల్వే లైన్ లు వ్యవసాయ రంగ కార్యకలాపాలకు అవరోధం గా నిలుస్తూ రైతులకు ఇబ్బందులు సృష్టిస్తున్నాయని ఎంపీ డాక్టర్ కావ్య గారు వివరించగా ఈ అంశంలో పార్లమెంట్ సభ్యురాలు చేయబోయే సూచనలు పరిగణనలోకి తీసుకుంటామని మంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారు. కాజీపేట స్టేషన్ ప్లాట్ ఫామ్ ల విస్తరణ అంశాన్ని ఎంపీ డా.కడియం కావ్య ప్రస్తావించగా తాము ఈ విషయంలో జాతీయ కార్యాచరణలో భాగంగా చేపట్టిన అమృత్ తరహా అభివృద్ధిని అమలు పరుస్తున్నామన్నారు...

# రక్తదానంలో రారాజు కు సేవా భూషణ్ అవార్డు - 2024 అందుకున్న బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 11 నర్సంపేట




అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ కాకినాడ వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం , కాకినాడ డి కన్వెన్షన్ హాల్ లో ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ, ఒరిస్సా రాష్ట్రాలలో ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్థంగా, స్వచ్ఛందంగా, సామాజిక మార్పు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మానవతావాదులను వివిధ రంగాలలో అత్యున్నతమైన సేవలు అందించిన వారికి సేవా భూషణ్ అవార్డు - 2024 అవార్డ్స్ ఇవ్వడం జరిగింది. ఇందులో రక్తదానంపై సేవలందించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సిటీ ఆర్మ్డ్ రిజర్వు (ఏ.ఆర్) పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా, ఖానాపురం మండలం, రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి - రమనీల దంపతుల పెద్ద కుమారుడు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు). గత 20 సంవత్సరాలుగా స్వయంగా 35 సార్లు రక్తదానం చేయడం, తలసేమియా చిన్నారుల కోసం 63 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం, ఇప్పటి వరకు అత్యవసర సమయంలో ఉన్న వారికి 17,665 మందికి ఉచితంగా రక్తం అందించడం, 5రాష్ట్రాలలో రక్తదాన పై అవగాహన కల్పించడం, దీనితోపాటు అన్నదానం, అవయవదానం, విద్యాదానం, హరితహారం, స్వచ్ఛ - భారత్, కరోనా (కోవిడ్ - 19) కష్టకాలంలో ప్లాస్మాదానం ఇలా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకుగాను ఈ అవార్డ్ కుఎంపిక చేసి, అవార్డ్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన డిస్టిక్ కన్స్యూమర్ కమిషన్ కాకినాడ జడ్జి రఘుపతి వసంత కుమార్, డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ కాకినాడ విష్ణు రఘువీర్, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ (ప్రెసిడెంట్) బొడ్డపాటి దాసు, కర్రి భామి రెడ్డి, స్వామి నాయుడు, తబిత రత్న కుమారి, సత్యనారాయణ చేతుల మీదుగా " సేవా భూషణ్ అవార్డు - 2024 " ను అందుకోవడం జరిగింది. ఈ అవార్డ్ రక్తదాతలందరికీ అంకితం చేస్తున్నాను. అదేవిధంగా నాకు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్న నా యొక్క కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, నా యొక్క గురువులకు, వరంగల్ పోలీస్ శాఖ వారికి, రక్తదాతలకు, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులందరికీ, నా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు.

# ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే అక్రమార్కులపై తక్షణమే చర్యలు చేపట్టాలి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో మున్సిపల్ కమిషనర్ ను కలిసి వినతి పత్రం సమర్పించిన భాస్కర్ గౌడ్ మరియు మున్సిపాలిటీ వాసులు .చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో గల ప్రభుత్వ మడిగెలలో కూరగాయల మార్కెట్ ను ప్రభుత్వ మడిగేల లో ఉన్నటువంటి వారు చాలా సంవత్సరంల నుండి ప్రభుత్వానికి ఎలాంటి అద్దెలు చెల్లించకుండా ఇష్టానురీతిన కొందరు దళారులు మార్కెట్ దుకాణాలు తమ సొంత ఆస్తిగా భావించి ఒక్కొక్క మడిగెను సుమారు నెలకు 30000 వరకు బయట వ్యక్తులకు కిరాయికి ఇచ్చి తమ జేబులు నింపుకొంటూ మున్సిపాలిటీకి నెల నెల చెల్లించవలసిన అద్దె చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడం జరుగుతుందనీ భాస్కర్ గౌడ్ తెలిపారు.తరతరాలుగా ఒక వర్గానికి చెందిన నాలుగు కుటుంబాలు దుకాణాలు నిర్వహిస్తున్నారు. మున్సిపాలిటీ ఆస్తిని వేరే వ్యక్తులకు కిరాయికి ఇచ్చే అధికారం వీళ్లకు ఎవరు ఇచ్చారనీ, మున్సిపాలిటీ కి సంబంధించిన మడిగెలను ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి బహిరంగ వేలం వేస్తారు .మరి ఈ కూరగాయలు మార్కెట్లో ఉన్న మడిగెలను వేలం వెయ్యరా తరతరాలుగా వాళ్లేనా అని ప్రశ్నించారు .కొత్తవారికి అవకాశం ఇవ్వాలని వారు కోరారు. మున్సిపల్ మాడిగేలలో రికార్డుల ప్రకారం ఉన్నటువంటి వారు కాకుండా కొందరు అక్రమార్కులు, అక్రమంగా నిర్వహించుచున్న కూరగాయల మార్కెట్ పై చర్యలు తీసుకొని తక్షణ పాత పద్ధతిని రద్దుచేసి మళ్ళీ వేలం పాట నిర్వహించి రైతులకు నిరుద్యోగ యువతకు ఇందులో అవకాశం కల్పించాలని అలాగే దుకాణాలను కిరాయికి ఇచ్చి సొమ్ము చేసుకుంటున్న వ్యక్తులపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని కొత్త వారికి అవకాశం ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ చౌటుప్పల్ ద్వారా మున్సిపల్ చైర్మన్ కి మరియు పాలకవర్గానికి మున్సిపాలిటీ ప్రజలు మనవి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి చాంద్ పాషా, కే శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సమస్యలు ఇంట్లో పరిష్కరించుకోవాలి

పోలీస్టేషన్ దాకా వొచ్చింది మీరే కదా??? మోహన్ బాబును జర్నలిస్టులు వివరణ అడిగితే దాడి చేయడం ఏంటి?మోహన్ బాబు జర్నలిస్టులపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 11



నిన్న జల్ పల్లి లో మోహన్ బాబు ఇంటి వద్ద జర్నలిస్టుల పై మోహన్ బాబు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము మీ కుటుంబ గొడవలు ఉంటే ఇంట్లో పరిష్కరించు కోవాలి మీరు పోలీస్ స్టేషన్ వచ్చారు కాబట్టే జర్నలిస్టు లు మీదగ్గరకు వివరణ కోసం ఒచ్చారు జర్నలిస్టు లు వివరణ అడిగితే చెప్పడం ఇష్టం లేకుంటే సైలెంట్ గా వెళ్లిపోవాలి అంతే కానీ వారిపై దాదా గిరి ప్రదర్శిస్తూ దాడి చెయ్యడం ఏంటి? వెంటనే జర్నలిస్టులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం

# ఆడపడుచు పెళ్లికి ఏ జే ఆర్ ఫౌండేషన్ చేయూత

వలిగొండ డిసెంబర్ 11 ప్రజా గొంతుక ప్రతినిధి.





యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన లక్ష్మమ్మ శంకరయ్యల కుమార్తె రేఖ వివాహ వేడుకల్లో నాగిరెడ్డిపల్లి జే జే ఆర్ ఫంక్షనాల్లో మరియు వట్టిపల్లి మంగమ్మ రఘుపతి వారి కుమార్తె మౌనిక వివాహ వేడుక వలిగొండ శివ సాయి ఫంక్షన్ హాల్ లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకి ఏ జే ఆర్ ఫౌండేషన్ సహకారంతో చెరో పదివేల రూపాయల చొప్పున 20,000/రూపాయల ఆర్థిక సహాయాన్ని అందివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు గ్రామ యువత ఎ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి చెక్కు అందజేత.

వలిగొండ డిసెంబర్ 11 ప్రజా గొంతుక ప్రతినిధి.



వలిగొండ.... మండలంలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన కందుల కృష్ణమూర్తికి పంజాగుట్ట నిమ్స్ హాస్పటల్ లో బ్యాక్ పెయిన్ సర్జరీ నిమిత్తము రెండున్నర లక్షల ఎల్ఓసి జూబ్లీహిల్స్ లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసంలో బాధిత కుటుంబానికి కందుల జంగయ్య కు ఎల్ వో సి ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు ,, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ అన్ని విధాలుగా చేదోడు వాదోడుగా నిలుస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్ ఉక్కుర్తి స్వామి కందుల జంగయ్య తదితరులు పాల్గొన్నారు

# మహేశ్వరం సి.హెచ్.సి ని సందర్శించిన లక్ష్మారెడ్డి

గతంలో సీబీపీ ఆధునిక యంత్రాన్ని డొనేట్ చేసిన కేఎల్ఆర్ ట్రస్ట్డయాలసిస్ యంత్రాలు, బ్లడ్ స్టోరేజ్ ఫ్రీజర్ కు డాక్టర్లు వినతిఆస్పత్రి సేవలపై రోగులతో మాట్లాడిన కిచ్చెన్న ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 11 చిక్కిరి శ్రీకాంత్



మహేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్ని చికిత్సలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ సి. హెచ్.సి ని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులతో కలిసి కేఎల్ఆర్ సందర్శించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... ఆసుపత్రికి అవసరమైన వైద్య సదుపాయాలు, డయాలసిస్ యంత్రాలు 5 నుంచి 10కి పెంచేందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. తక్షణం అవసరమైన వైద్య పరికరాలు, మౌలిక వసతులు కె ఎల్ ఆర్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేయాలని తన వ్యక్తిగత సిబ్బందిని లక్ష్మారెడ్డి ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జననేతకు జన్మదిన శుభాకాంక్షలు

యువనేత శ్రీపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా అభిమానులు యువ నాయకులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్ ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 11



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన శ్రీ పాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఆయురారోగ్యాలతో ఆ భగవంతుడు ఉండే విధంగా ఆశీర్వదించాలని కోరుకుంటూ అదేవిధంగా రాజకీయంగా మరియు ప్రజల్లో ఇప్పటికే ఎప్పుడూ నా వాళ్లే అంటూ నిత్యం ప్రజల్లో తిరుగుతున్నటువంటి జననేతకు ఇలాగే మీ రాజకీయ జీవితం కొనసాగాలని మరింత ఆ భగవంతుని ఆశీస్సులతో ముందుకు కొనసాగుతూ పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు

# మృతుని కుటుంబానికి ఎన్ఆర్ఐ వల్లపురెడ్డి రాం రెడ్డి చేయూత



బాధిత కుటుంబసభ్యులకు 50 కిలోల బియ్యం అందజేసిన రామన్న యువసేన సభ్యులుప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి

నారాయణగిరి గ్రామానికి చెందిన మాచర్ల లచ్చవ్వ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులకు నారాయణగిరి గ్రామానికి చెందిన వల్లపురెడ్డి రాంరెడ్డి (%చీ=×%) చేయుతనందించారు ఈ మేరకు బుధవారం రామన్న యువసేన సభ్యులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ప్రగాఢ సానుభూతిని తెలిపారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు 50.కిలోల బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ మడికంటి రాజయ్య, కుందేల వెంకటేష్, పోలేపల్లి మొగిలి,మాచర్ల రాజు, రామన్న యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/డిసెంబర్ 11:-

పానగల్ మండలం మాధవరావు పల్లి గ్రామానికి చెందిన పోతుల అశోక్ రెడ్డి, ఆహ్వానం మేరకు కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి, హైదరాబాద్ సాగర్ రోడ్ సోమ శ్రీనివాస్ రెడ్డి కన్వెన్షన్ హాల్ లో అశోక్ రెడ్డి, కుమార్తె భవ్య, సాయిదీప్, ల వివాహ వేడుక హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొందరి కోసం కాదు అందరి కోసం పనిచేస్తాను



వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి

మహమ్మద్ రంజాన్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ వేలేరు మండల కేంద్రంలోని 8వ వార్డుకు చెందిన రంజాన్ ఇటీవల మరణించగా ఆ యొక్క నిరుపేద కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసి ఈ రోజు రంజాన్ బాదితకుటుంబానికి 50%ఖస్త్ర%ల రైస్ బ్యాగు అందజేసి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ తో పాటు ఈ పరామర్శలో వేలేరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కారం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ గ్రామ శాక అధ్యక్షులు జుర్రు సంపత్, ఎస్సీ సెల్ మండల కార్యదర్శి అక్కల శంకర్, కనుకం(కొండి)రాజయ్య మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి జెట్టి అరవింద్, మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్,రఫీ,ఖాజా మోయిజ్, కూరపాటి శ్రీకాంత్, అంకుశావాలి, రజ్జవెల్లి, అజ్జుమియా,చాంద్ పాషా,యాకుబ్ పాషా,యువజన నాయకులు ముఖేష్, రాజేష్,శ్రీకాంత్, మైనార్టీ కుల సంఘ పెద్దలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు......

# శ్రీ గోశాల ఆంజనేయ స్వామి దేవాలయం విగ్రహ ఆవిష్కరణ



ప్రజా బంధువులకు ప్రతినిధి:-మక్తల్:-11-12-2024

నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గం ఊట్కూర్ మండల కేంద్రంలో శ్రీ గోశాల ఆంజనేయ స్వామి దేవాలయం విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవంలో మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ డా" వాకిటి శ్రీహరి గారులి అనంతరం గౌరవ ఎమ్మెల్యే గారు ప్రతిష్టాపన విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, శోభాయాత్ర లో పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు విఘ్నేష్, కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ రెడ్డి,నారాయణ రెడ్డి, మణెమ్మ జనార్ధన్ రెడ్డి, బాల్ రెడ్డి,మోహన్ రెడ్డి,లింగం,మహేష్ మరియు మహిళలు పాల్గొన్నారు

# జర్నలిస్టులపై దాడిని ఖండిస్తున్నాం



కవరేజ్ కోసం వెళ్లిన మీడియాపై దాడి చేయడం సినిమా హీరో మోహన్ బాబు అహంకారానికి నిదర్శనంటీయూడబ్ల్యూజేజి ఐ జె యూ వలిగొండ మండల అధ్యక్షులు పడమటి దామోదర్ రెడ్డియాదాద్రి భువనగిరి డిసెంబర్ 11 ప్రజా గొంతుక ప్రతినిధి.

జర్నలిస్టులపై దాడులను ఖండిస్తున్నామని... కవరేజ్ కోసం వెళ్ళిన మీడియాపై దాడి చేయడం సినిమా హీరో మోహన్ బాబు దురహంకారానికి నిదర్శనమని యాదాద్రి భువనగిరి జిల్లా టీయూడబ్ల్యూజే ఐ జె యూ వలిగొండ మండల అధ్యక్షులు పడమటి దామోదర్ రెడ్డి అన్నారు. జర్నలిస్టులపై దాడుల పట్ల బుధవారం వలిగొండ మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే ఐ జె యూ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులపై ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల కోసం పనిచేసే జర్నలిస్టులపై ఇలాంటి దాడులు చేయడం అమానుషమన్నారు. దాడులు చేసే వారు.. ఎంతటి వారైనా కఠిన చట్టాలు అమలుచేసి శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దూలం శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి బొడిగె మధుబాబు,కోశాధికారి పల్సం బాలరాజు గౌడ్, పల్సం మైసయ్య గౌడ్,బాలగోని సంతోష్, బాలగోని మధు, దంతూరి గోపి, మిరియాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్కే పత్కార్ ఖత్రి సమాజ క్యాలెండర్ ఆవిష్కరణ



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 11( ప్రజా గొంతుక )

శాపూర్నగర్లోని ఎస్ఎస్కే పత్రి సమాజ కమిటీ ఆధ్వర్యంలో 2025 క్యాలెండర్ను మేడ్చల్ మల్కాజ్గిరి అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి నల్ల జై శంకర్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ప్రశాంత్, వైస్ ప్రెసిడెంట్ గోరఖ్ మధు, జనరల్ సెక్రటరీ మెన్జీ అశోక్ జాయింట్ సెక్రటరీ పవార్ సతీష్, ట్రెజరర్ పవార్ రాకేష్ సమాజ సభ్యులు పాల్గొని సమాజానికి రాబోయే సంవత్సరంలో శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే సమాజానికి సేవ చేస్తూ వారి యొక్క సమాజ్ లో ఉన్న వారికి కష్టకాలంలో భద్రతను కల్పించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో భగవద్గీత పుస్తకాల పంపిణీ


గజ్వేల్ డిసెంబర్ 11 ( ప్రజా గొంతుక )

గీత జయంతిని పురస్కరించుకుని గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించి బుధవారం నాడు రామకోటి కార్యాలయంలో భగవద్గీత పుస్తకాలను భక్తులకు ఉచితంగా అందజేశారు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భగవద్గీత అనగా భగవంతునిచే గానం చేయబదినదని ప్రపంచ సాహిత్యంలోనే భగవద్గీతను మించిన గ్రంథం లేదని మనిషి పరమపద ప్రయాణానికి కావలిసిన సాధన సంపత్తుల గురించి, నేర్చుకోవాల్సిన జ్ఞానం గురించి వీటిలో పుష్కలంగా ఉందన్నారు. లోకంలో ఉన్న సర్వ విషయాలు గీతలో ఉన్నాయన్నారు. ఇందులో లేనివి బయట మరెక్కడా లేవన్నారు. ఈ కార్యక్రమంలో రామకోటి ప్రతినిధులు పాల్గొరు.



## తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా అల్లేపు శ్యామ్ సుందర్

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా /ప్రతినిధి:



తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సంగెం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన అల్లేపు శ్యామ్ సుందర్ ని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.బీసీలకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా చేస్తున్న పోరాటాలలో చురుకుగా తమ కుల సంఘంలో బీసీ కుల సంఘాలలో ఉన్న వారిని కులాలకు అతీతంగా చైతన్య పరుస్తూ హక్కుల సాధన కొరకు తన వంతు కృషి చేస్తున్న అల్లపు శ్యామ్ సుందర్ ని గుర్తిస్తూ,ఈ పదవిలో అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా అల్లేపు శ్యామ్ సుందర్ మాట్లాడుతూ..నా పై నమ్మకంతో పదవి ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ కి,తెలంగాణ కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆకారపు మోహన్,తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్,తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లపు సమ్మయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు.

# చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి మా సామాజిక వర్గానికి కేటాయించండి

/శేపూరి నరసింహ రాష్ట్ర నాయకులు మాల మహానాడు ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్

మాల మహానాడు రాష్ట్ర నాయకులు శేపూరి నరసింహ చౌటుప్పల్ మండల కేంద్రంలో మాట్లాడుతూ మునుగోడు శాసనసభ్యులు కోమటి రాజగోపాల్ రెడ్డి ని కలవడం జరిగిందని తెలియజేశారు. చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్ నామినేట్ పదవిని మాకు ఇవ్వాలని కోరడం జరిగిందని తెలియజేశారు. జిల్లాలో ఉన్న మూడు మార్కెట్ చైర్మన్ లలో ఒకటి ఎస్టీలకు (వలిగొండ) ఇంకొకటి ఎస్సీ మాదిగ (భువనగిరి) ఇప్పటికే డిక్లేర్ చేయడం జరిగిందని అన్నారు. మిగిలిన చౌటుప్పల్ ను మాకు అనగా ఎస్సీ మాల సామాజిక వర్గానికి కేటాయించాలని కోరడం జరిగింది అని అన్నారు.నియోజకవర్గంలో దాదాపు 25 వేల జనాభా ఉన్న మాలలు ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీని వీడి పోలేదని అన్నారు..ఏకపక్షంగా కాంగ్రెస్ వైపు ఉన్న సంగతి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రెడ్డి కి చెప్పడం జరిగిందని అన్నారు. మొన్నటికి మొన్న ఈ రాష్ట్రంలో మాలల సత్తా ఏమిటో జింఖానా గ్రౌండ్లో చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ సారధ్యంలో జరిగిన మాలల సింహ గర్జన ద్వారా తేట తెల్లం చేశామని అన్నారు. ఇంత క్రితం ఎన్నడూ కూడా మాలలకు ఈ జిల్లాల్లో మార్కెట్ చైర్మన్ ఇవ్వలేదు కాబట్టి ఈసారి తప్పకుండా ఇవ్వాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని అన్నారు. నేను కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ను 2009లోనే కోరానని అందుకు సంబంధించిన అన్ని ఆధారాలను ఎమ్మెల్యే కి అందించడం జరిగింది .నా సొంత ఊరు చిట్యాల మండలం వెలిమినేడు అయినప్పటికీ నాకు చౌటుప్పల్ లో సొంత ఇల్లు ఉండి ఇక్కడే ఉంటున్నానని చెప్పడం జరిగింది ఎమ్మెల్యే అన్ని విని సానుకూలంగా స్పందించారని అన్నారు.



# చాక్లెట్ అమ్మినంత ఈజీగా ఫేక్ సర్టిఫికెట్ల దందా.. ఆరోగ్యశాఖ,అటవీశాఖ,పంచాయతీ కార్యదర్శుల నియమాకల్లో ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు చేస్తున్నట్టు అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు గుసగుసలాడుతున్నారు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-




చాక్లెట్ అమ్మినంత ఈజీగా ఫేక్ సర్టిఫికెట్ల దందా కొనసాగుతోంది. ఎల్ కేజీ నుంచి పీజీ దాకా ఏదైనా చిటికెలో రెడీ చేసి ఇస్తున్నారు. అచ్చంపేట నియోజకవర్గం నల్లమల్ల ప్రాంతంలో నకిలీపత్రాల దందా యథేచ్ఛగా సాగుతున్నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఆరోగ్యశాఖ,అటవీశాఖ,పంచాయతీ కార్యదర్శుల నియమాకల్లో ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు చేస్తున్నట్టు అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు గుసగుసలాడుతున్నారు. నకిలీ సర్టిఫికెట్ల దందాపై సదర మండలానికి చెందిన ఓ ఉపాధ్యాయుడు ప్రధాన సూత్రధారిగా ఉన్నాడన్నారు. అతను ప్రస్తుతం షాద్ నగర్ ఏరియాలో విధులు నిర్వహిస్తున్నాడు. ఇటీవల ప్రభుత్వం ఉపాధ్యాయ, పోలీసు రిక్రూట్మెంట్ చేసిన నేపథ్యంలో..హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలో అధికంగా పోస్టులు ఉంటాయని ముందుగా పసిగట్టిన ఆ ఉపాధ్యాయుడు ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ..నకిలీ దందాకు తెరలేపినట్లు తెలుస్తుంది. వనపర్తి జిల్లాలో కోడేరు మండలంలోని ఓ గ్రామంలో పదిమంది ఉపాధ్యాయ పోస్టులకు పరీక్ష రాయగా..ఏడుగురు రంగారెడ్డి జిల్లాలో నకిలీ సర్టిఫికెట్లతో ఉపాధ్యాయ పోస్టులు సాధించినట్లు ప్రచారం జరుగుతుంది.అలాగే అచ్చంపేట ప్రాంతం నుంచి సుమారు 40 ఉపాధ్యాయ, పోలీసు రిక్రూట్మెంట్ లో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలో ఉద్యోగాలు సాధించినట్లు ప్రచారం జరుగుతుంది. ఈ నకిలీ సర్టిఫికెట్స్ వనపర్తి, గద్వాల, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, తదితర జిల్లాలకు చెందిన రెండు వందలకు పైగా వ్యక్తులకు అందజేశారు. ఒకొక్కరి నుంచి లక్ష వసూలు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఫేక్ సర్టిఫికెట్ల చలామణి వ్యవహారం వెలుగులోకి రావడానికి ప్రధాన కారణం..రంగారెడ్డి జిల్లాకు చెందిన అర్హులైన నిరుద్యోగులు. నల్లమల్లలోని అచ్చంపేట ప్రాంతానికి చెందిన వారు ఫేక్ సర్టిఫికెట్లతో.. ఉద్యోగాలు పొందారని జిల్లా కలెక్టర్, డీఈఓకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ ఆదేశాలతో విచారణ చేపట్టారు. అయితే తీగ లాగితే డొంక కదిలినట్టుగా దానికి ప్రధాన సూత్రధారి నల్లమల ప్రాంతానికి చెందిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఉన్నాడని తెలుస్తుంది. ఆ దిశగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కూడా ఫిర్యాదు చేసినట్లు సమాచారం.గత పది రోజుల క్రితం..హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం అధికారులతో పాటు..డీఈవో అధికారులు ఫేక్ సర్టిఫికెట్లు చలామణిపై విచారణ చేసి వెళ్లినట్టు సమాచారం. ఫేక్ సర్టిఫికెట్ సృష్టించిన ఘనుడు ఆయా పాఠశాలల్లో..రికార్డులలో కూడా పేర్లు తారుమారు చేసి మార్పిడి చేసినట్లు తెలిసింది. ఈ నకిలీ సర్టిఫికెట్ల రాకెట్ విషయంపై రెండు రోజుల్లో పోలీసులు పూర్తి ఆధారాలతో బహిర్గతం చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. అలాగే ఓ ఉపాధ్యాయ సంఘం నాయకుడు సహకారంతో నకిలీ సర్టిఫికెట్ల సృష్టికర్త లాబీయింగ్ చేసి ఆ వ్యవహారం అంతా బయటకు రాకుండా తన వంతు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు ప్రచారం జరుగుతుంది.ఎంఈఓ జీవన్ కుమార్ వివరణ..నకిలీ సర్టిఫికెట్ల రాకెట్ వ్యవహారంపై అచ్చంపేట ఇన్చార్జి ఎంఈఓ ను తన కార్యాలయంలో బుధవారం దిశ వివరణ కోరింది. దీంతో ఆయన ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ ఫేక్ సర్టిఫికెట్ల విచారణకు అధికారులు గత పది రోజుల క్రితం వచ్చిన విషయం వాస్తవమే అన్నారు. అచ్చంపేట ఆశ్రమ పాఠశాలలో ఉద్యోగం పొందిన..ఉపాధ్యాయుడు ఐదు నుంచి తొమ్మిది తరగతులు వరకు పాఠశాలలో చదివినట్లు నిర్ధారణ అయిందన్నారు. అలాగే మరో ఇద్దరు వ్యక్తులకు సంబంధించి సర్టిఫికెట్ ఆశ్రమ పాఠశాలలో చదవనట్టుగా తేలిందని వివరించారు.

## ఆదమరిస్తే అంతేప్రమాదకరంగా రోడ్డు ప్రయాణం.. పట్టించుకోని పాలకులు, అధికారులు

బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్ ప్రజా గొంతుక డిసెంబర్ 11 నర్సంపేట

నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుండి మల్లంపల్లి రోడ్డు జాతీయ రహదారి 365 వెళ్ళే రహదారి దర్గాకు పక్కనే ఆనుకొని ఉన్న కల్వర్టు ఉన్నబడిన వర్షాలకు కోతకు గురైంది అధికారులు నామమాత్రంగా రిపేరు చేశారని భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్ ఉన్నారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమక్రమంగా కల్వర్టుపై ఉన్న కంకర మట్టి జారి కాలువలో పడిపోవడంతో ప్రమాదకరంగా మారింది దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ఈ రోడ్డు చీకట్లో కనిపించని గుంత కారణంగా చాలా వాహనాలు గుంతలో పడి ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు.ఈ కల్వర్టు దగ్గర చాలా ప్రమాదాలు జరిగాయి, రోడ్డు ఇరుకుగా మారి పెద్ద పెద్ద వాహనాలు వస్తే ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది ఈ మధ్యన ఒక లారీ కల్వర్టుపై రిపేరు వచ్చి ఆగిపోవడంతో గంట పాటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు ఇకనైనా అధికారులు కళ్ళు తెరచి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని నర్సంపేట పట్టణ భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది



అప్పుడు ఇలా చుట్టూ ప్రమాద సూచిక ఏర్పాటు చేశారు



ఇప్పుడు ఇలా వదిలేశారు

## సమాచార హక్కు చట్టం కమీషనర్లను నియమించాలని మంత్రి కొండా సురేఖకు వినతి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



హైదరాబాద్ లో తెలంగాణ అటవీ,పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ సచివాలయం లోని ఆమె కార్యాలయంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు చంటి ముదిరాజ్ మరియు జాతీయ,రాష్ట్ర కమిటీ సభ్యులు సమాచార హక్కు చట్టం - 2005 కమిషనర్లను నియమించాలని బుదవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు ఉందన్నారు.అలాగే అతి తొందరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆర్టీఐ కమిషనర్లను నియమించేందుకు కృషి చేస్తా అన్నారు.ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోసం వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా,30రోజుల్లోగా ఇవ్వ వలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచినా ఇవ్వడం లేదని ఆయన అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి మాట్లాడుతూ సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ సమాచారం ఇవ్వట్లేదనీ,అలాగే సెక్షన్ 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేస్తే స్టేట్ కమిషన్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని అన్నారు.ప్రభుత్వం వెంటనే ఆర్టీఐ కమిషనర్లను నియమించాలని,సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్,రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు సేవ చేయడం మా అదృష్టం

/ ఊసర్తి మోహన్ కృష్ణ లక్ష్మీ దంపతులు ప్రజా గొంతుక న్యూస్/ చోటు



చౌటుప్పల్ శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో అయ్యప్ప దీక్ష మాలధారణ స్వాముల నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం లో భాగంగా శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో కార్యక్రమం నిర్వహించిన ఊసర్తి మోహన్ కృష్ణ,లక్ష్మి దంపతులు కూతుర్లు భవిష్య,నేహాస్వి , క్రిషిక, తల్లి తండ్రులు, సాంబయ్య వెంకాయమ్మ అన్నప్రసాదం నిర్వహించడం జరిగింది వారికి వారి కుటుంబానికి అష్ట అయిశ్వార్యలు ఆయారు ఆరోగ్యాలు ప్రసాదించాలి కోరుతూ అయ్యప్పస్వామినీ మనసారా కోరుకుంటున్నాం ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వకులు తొర్పునూరి నరసింహ గౌడ్ సన్నిధానం గురుస్వాములు చెరకు అశోక్ గౌడ్ చెవగొని మహేష్ గౌడ్ ఐతగొని శ్రీను గౌడ్ సౌమ్వాజు మల్లేష్ చారి కల్లెం నాగరాజు గౌడ్ బత్తుల మల్లేష్ గౌడ్ పోల్దాస్ రాజు మారగొని గణేష్ గౌడ్ చెరకు రాము గౌడ్ పాశం భరత్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ మలిగె రవి తీర్పునూరి మల్లేష్ గౌడ్ మేకల అనిల్ దేశగొని రాజులి సన్నిధానం స్వాములు మీసాల శ్రీకాంత్ జగన్ చెరకు రాకేష్ గౌడ్ మలిగె సాయి మార్గం శేఖర్ మోహన్ కృష్ణ మాదగోని స్వామి హర్ష గౌడ్ ఆప్పిడి శేకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉమెన్స్ క్రిస్మస్ మరియు పలు వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే సతీమణి నాయిని నీలిమ రాజేందర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వడ్డేపల్లి ఇండియా పెంతకోస్తు చర్చ్ లో నిర్వహించిన ఉమెన్స్ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసిన నాయిని నీలిమ రెడ్డి....ఈ వేడుకలో పాస్టర్ శారన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సుగుణ,తాళ్లపెల్లి మేరీ,విజయ,స్లారెన్స్,తాళ్లపెల్లి రాణి,తాళ్లపెల్లి గ్లోర నాయకులు తాళ్లపెల్లి రవీందర్,కో ఆర్డినేటర్ తగాళ్లపెల్లి జైపాల్ తదితరులు పాల్గొన్నారు.అంతక ముందు 52వడివిజన్ కోమ్మాల సాయిలు స్వరూప గార్ల కనిష్ఠ కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోలుగురి సుగుణకర్ రెడ్డి,కాలనీ వాసులు రాజ్ కుమార్,కవిత,ఆఫ్సర్,మహేందర్,ఉస్మాన్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ప్రక్రియను పరిశీలించిన నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:
హాలియా: డిసెంబర్:11



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం జరుగుతున్నటువంటి ఆన్లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించడానికి విచ్చేసినటువంటి నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,మరియు పిడి రాజ్ కుమార్, మరియు మున్సిపల్ మేనేజర్ యం ఏ రషీద్, అనుముల మండల తాహసిల్దార్, ఎంపీడీవో,ఆర్ఐ, వార్డ్ ఆఫీసర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి ఎస్ఎఫ్ఐ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నాగార్జున సాగర్ నియోజక వర్గం: డిసెంబర్:11



సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి విధుల్లో చేరే విధంగా ప్రభుత్వ చర్చలు జరపాలి.విద్యా సంస్థలకు వసతి గృహాలకు నాసిరకం బియ్యాన్ని పంపుతున్న సివిల్ సప్లై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఎస్ఎఫ్ఐ వినతి.ఎస్ఎఫ్ఐజిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ హలియా. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో హాలీయాకు వచ్చిన జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మెబాట పట్టడంతో కేజీబివి పాఠశాలలో సిబ్బంది లేక పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. విద్యారంగంలో ఎంతో గొప్ప సేవలు చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయ మైన సమస్యలను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ఈ సమగ్ర శిక్ష ఉద్యోగులు లేకపోతే అధికారుల పని ప్రభుత్వ పని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుంటుందని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెబాట పట్టడంతో విద్యావ్యవస్థ కుంటుపడుతుందని అన్నారు. గతంలో ప్రతిపక్షంలో వున్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వేంటనే సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ రేషన్ చేస్తామని చెప్పిన మాటలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గుర్తుకు లేవని ప్రశ్నించారు. తక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర నాయకులతో కలిసి ప్రభుత్వం చర్యలు సఫలంగా జరిపి వారిని విధుల్లోకి చేరే విధంగా ప్రభుత్వ చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.పంథాలకు పట్టింపులకు పోయి సమ్మె నిర్వీర్యం చేస్తే ప్రభుత్వం మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు.అదేవిధంగా ఇటీవల కాలంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో, గురుకుల పాఠశాలలో, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో సంక్షేమ హాస్టల్ లో చదువుకునే పేద మధ్యతరగతి విద్యార్థులు తినే బియ్యాన్ని సివిల్ సప్లయ్ సరైన నాణ్యమైన బియ్యం పంపకపోవడే ప్రభుత్వ విద్యాసంస్థలలో, సంక్షేమ హాస్టల్ లో భోజనం ఫుడ్ పాయిజన్ కావడానికి ప్రధాన కారణం అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని తక్షణమే పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే విద్యాసంస్థల్లో సంక్షేమ హాస్టల్ లో గురుకుల పాఠశాలలో, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల లో విద్యార్థుల కు మంచి బియ్యాన్నీ సివిల్ సప్లయ్ చేయాలని డిమాండ్ చేశారు లేనీ పక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునివ్వడం జరుగుతుందని హెచ్చరించారు. నల్లగొండ జిల్లాలో ఎస్సీ ,ఎస్టీ, బీసీ,సంక్షేమ వసతి గృహాలలో వుండే విద్యార్థులకు ప్రభుత్వ కమిషనర్ రేటు నుంచీ అందించే మెను పాటించాలని జిల్లాలో కొంతమంది హెచ్ డబ్ల్యు వో లు దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించలేదన్న రీతిలో వ్యవహరిస్తున్నారని స్థానికంగా ఉండని సంక్షేమ హాస్టల్ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అందించే మెనూ అమలు చేయని పక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంధోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్షా, కార్యదర్శులు జగదీష్ కోరే రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆశ వర్కర్లు ప్రతిపక్షాల ఉచ్చుల్లో పడవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం

41 వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



గత పదేళ్ల పాలనలో ఆశా వర్కర్ల వేతనాల పెంపుపై ఎన్నిసార్లు నిరసనలు,ధర్నాలు చేసిన పట్టించుకోని వాళ్లు ఇప్పుడు మొసలి కన్నీళ్లు కారుస్తున్నారని ఇది వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనం అని 41 వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర అస్తిత్వాన్ని చాటేలా విజయోత్సవాలు జరుగుతుంటే తట్టుకోలేని ప్రతిపక్ష పార్టీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఆశా వర్కర్లను రెచ్చగొట్టారని విమర్శించారు సీఎం రేవంత్ రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం ఆశ వర్కర్ల స్వేచ్ఛను గౌరవిస్తుందని ఆశా వర్కర్లు సమయమనంతో వ్యవహరించాలని 41 వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి.

చేకూరి గణేష్ మాదిగు-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ డిసెంబర్:11







నేడు తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల ఏక సభ్య కమిషన్ షెడ్యూల్ కులాల లో ఉన్న ఉప వర్గీకరణపై వివరణాత్మక అధ్యయనం కోసం ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో బహిరంగ విచారణకు నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్ కి ఎమ్మార్పీఎస్ ( మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం) ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ,ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆగష్టు 1 వ తేదీన దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ అంశంపై న్యాయమైన డిమాండ్ అని చెప్పి ఈ వర్గీకరణ అంశాన్ని రాష్ట్రాలు అమలు చేసుకోవచ్చు అని తీర్పును ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రంలోనే ముందుగా అమలు చేస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పి ఏక సభ్య కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది.కాని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ తో కాలయాపన చేయకుండా ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని అలాగే ప్రభుత్వం విడుదల చేసే ప్రతి నోటిఫికేషన్ లో వర్గీకరణను అమలు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ముదిగొండ వెంకటేశ్వర్లు,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి అందుగుల ఆనంద్ మాదిగ , ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా కన్వీనర్ నారపాక అంజి మాదిగ , ఎమ్మార్పీఎస్ నకిరేకల్ నియోజకవర్గ నాయకులు ఏర్పుల రాకేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యత

ఘనపూర్ శివరామలింగేశ్వర గోశాలను సందర్శించిన ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు స్వామి కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఘనపూర్ గ్రామంలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న శివాలయం మరియు గోషాలని ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు స్వామి సందర్శించినారు.ఈ సందర్భంగా ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు స్వామి మాట్లాడుతూ దేవాలయాల పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని అన్నారు. అదేవిధంగా ఆధ్యాత్మికత ప్రతి ఒక్కరిలో విరజిల్లే విధంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ ప్రాంతంలో ఉన్న ప్రతి ఒక్కరు గుడి నిర్మాణ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వార్ల ఆంజనేయులు,పరిగి పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్,కొండ నరసింహులు, పిఎన్పిఎస్ కుల్కచర్ల మండల శాఖ అధ్యక్షులు హరికృష్ణ,మహేందర్, ఏబీవీపీ మాజీ జిల్లా కన్వీనర్ మహేష్,శ్రీశైలం,బిజెపి నాయకులు శివ రాములు,తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ విద్యార్థుల మహాసభను జయప్రదం చేయండి:-తోకల చిరంజీవి మాదిగ

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:




ఎస్సీ రిజర్వేషన్ల వర్గకరణపైన సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ చేస్తున్నా సందర్భంగా మాదిగ,మాదిగ ఉపకులాలను మోసం చేయడమే అని తెలిపారు.హన్మకొండ టౌన్ లో అర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మాదిగ విద్యార్థుల మహాసభ కరపత్రం ఆవిష్కరించారు.ఈ సందరరేగా తోకల చిరంజీవి మాదిగ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలకు తీయటి మాటలు చెప్తూ మాలలకు ఉద్యోగాలు దోచిపెడుతుంది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% పైన పోరాటం చేయడానికి మాదిగ విద్యార్థులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ నెల 20న మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభ ను వడ్డేపల్లి పల్లా రవీందర్ రెడ్డి భవన్లో నిర్వహించడం జరుగుతుంది ముఖ్య అతిధులుగా మంద కృష? మాదిగ పాల్గొంటారు ఇట్టి మహాసభకు ఉమ్మడి జిల్లా నుండి మాదిగ విద్యార్థులు ఉపకులాల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి తోకల చిరంజీవి మాదిగ,ఎంఎస్పి జాతీయ అధికార ప్రతినిధి మంద కుమార్ మాదిగ,ఎంఎస్పి సీనియర్ నాయకులు బొడ్డు దయాకర్ మాదిగ,ఎంఎస్పి జాతీయ నాయకులు వేల్పుల సూరన్న,ముక్కెర ముఖేష్ మాదిగ ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి,ఎంఎస్ఎఫ్ కాకతీయ యునివర్సిటీ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్ మాదిగ,కేయు ఇంచార్జి వడ్డేపల్లి మధు మాదిగ,మారేపల్లి రాణా ప్రతాప్ మాదిగ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాములు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

మండలంలోని కొప్పోలు గ్రామ వాస్తవ్యులు బొల్లంపల్లి రాములు అకాల మరణం చెందారని తెలుసుకొని గుర్రంపోడు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు వారి కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మేకల వెంకటరెడ్డి మామిడి నరేష్ కుమార్ ఆవుల కృష్ణ నాగేశ్వరరావు ఆవుల కుమార్ పొగాకు నగేష్ జక్కల జానయ్య బుర్రి విజయ్ ఆవుల మహేష్ బొల్లంపల్లి శ్రీకాంత్ కన్నెబోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



# సినీ నటుడు మోహన్ బాబును తక్షణమే అరెస్ట్ చేయాలి

**ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం**




మీడియాపై దాడికి నిరసనగా ఖమ్మంలో జర్నలిస్టుల ర్యాలీ సీపీకి ఫిర్యాదు సినీ నటుడు మోహన్ బాబుది ఉన్మాద చర్య టీయూడబ్ల్యూజే టి జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో సినీ నటుడు మోహన్ బాబు మీడియా ప్రతినిధులపై దాడికి పాల్పడిన ఘటనలో జర్నలిస్టులు తీవ్ర గాయాలు పాలయ్యారని, దీనికి కారకులైన సినీ నటుడు మోహన్ బాబు పై కఠిన చర్యలు తీసుకొని తక్షణమే అతన్ని అరెస్టు చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( టి జె ఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్ చేశారు. మోహన్ బాబుది ఉన్మాద చర్య అని, ఇటువంటి ఘటనలు తిరిగి పునరావృతం కాకుండా ఉండేందుకు అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మీడియా ప్రతినిధులపై సినీ నటుడు మోహన్ బాబు చేసిన దాడికి నిరసనగా టియుడబ్ల్యూజే (టీఎజేఎఫ్) హెచ్-143 రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మంలో యూనియన్ సభ్యులు కదంతోక్కారు. టి యు డబ్ల్యు జే (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ నేతృత్వంలో నల్ల జెండాల ర్యాలీ నిర్వహించారు. అహంకారపూరితంగా మోహన్ బాబు చేసిన దాడిని నిరసిస్తూ ఖమ్మం ప్రెస్ క్లబ్ నుంచి అమరవీరుల స్థూపం మయూరి సెంటర్, పాత బస్టాండ్, మీదుగా జిల్లా పరిషత్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు, నల్ల జెండాల చేతబూనిన టీజేఎఫ్ జర్నలిస్టుల బృందం నాయకులు, జర్నలిస్టు ప్రతినిధులు మోహన్ బాబును తక్షణం అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అకారణంగా దాడి చేసిన మోహన్ బాబు జర్నలిస్టు సమాజానికి క్షమాపణ చెప్పాలని నినాదాలు చేశారు. పోలీసు ఉన్నతాధికారులు , రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకొని మోహన్ బాబు, ఆయన అనుచరులు, సెక్యూరిటీ సిబ్బంది మీద కేసులు నమోదు చేసి , కఠినంగా శిక్షించాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు.. డౌన్ డౌన్ మోహన్ బాబు. జర్నలిస్టు మీద దాడి సిగ్గు సిగ్గు అంటూ ఖమ్మం పట్టణంలో భారీ ర్యాలీ కొనసాగించారు. మోహన్ బాబు పై తక్షణం చర్యలు తీసుకోవాలని , లేదంటే ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని పోలీసులకు , రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. ర్యాలీ అనంతరం ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని కలిసి టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) పక్షాన జర్నలిస్టు ప్రతినిధులు,నాయకులు ఫిర్యాదు కాపీ అందజేశారు . అకారణంగా జర్నలిస్టులపై మోహన్ బాబు దాడి చేశారని. మీడియా ప్రతినిధులను గాయపరిచి అవమానపరిచి, న మోహన్ బాబు పై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. జర్నలిస్టులపై దాడులు సరైనది కాదని, ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా ఖమ్మం జిల్లా పోలీసులు చర్యలు చేపట్టాలని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ కోరారు. ఈకార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, రాష్ట్ర నాయకులు టీన్యూస్ సాంబశివరావు, అడపాల నాగేందర్ , ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి రజనీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి, ఆర్టీవీ ఉదయ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్ బాబు, నగర కార్యదర్శి అమరవరపు కోటేశ్వర్ రావు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యల్లమందలజగదీశ్, ప్రధాన కార్యదర్శి అశోక్, జిల్లా నాయకులు చక్రవర్తి, జానీ పాషా, ముత్యాల కోటేశ్వరరావు, బిక్కీగోపి, జీవన్ రెడ్డి, సాయి, కొరకొప్పుల రాంబాబు, పిన్ని సత్యనారాయణ,హరీష్, గణేష్, మోహన్, రవి, శ్రీధర్, నర్సింహరావు , నల్లమోతు శ్రీనివాస్ , మురళి, పానకాల రావు, రోషి రెడ్డి , సంతోష్, మందుల వెంకటేశ్వర్లు, నాగేష్, మంద వెంకటేశ్వర్లు, రంజాన్ ,మహిళా జర్నలిస్ట్ రోజా, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఒలంపిక్ సంఘంలో ఉమ్మడి జిల్లా వాసులకు చోటు.

హర్షం వ్యక్తం చేసి ఉమ్మడి జిల్లా క్రీడారంగం

ప్రజా గొంతుక న్యూస్/కరీంనగర్





తెలంగాణ ఒలంపిక్ సంఘంలో ఉమ్మడి జిల్లా వాసులకు అరుదైన అవకాశం దక్కింది. ఇటీవల హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో తెలంగాణ ఒలంపిక్ సంఘం నూతన కార్య వర్గానికి ఎన్నికలను నిర్వహించారు. బుధవారం హైదరాబాదులో ఎన్నికల ఓట్లను లెక్కించి ఫలితాలను ఎన్నికల అధికారి, రిటైర్డ్ హైకోర్టు జడ్జి ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. ఎన్నికల్లో భాగంగా ఉమ్మడి జిల్లా నుంచి సంయుక్త కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్ర జూడో సంగం ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా పెద్ద పెల్లి జూడో సంఘం ప్రధాన కార్యదర్శి సిలివేరి మహేందర్ లు పోటీ చేయగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. కరీంనగర్ కు చెందిన జనార్దన్ రెడ్డి గత 40 సంవత్సరాలుగా క్రీడారంగంలో తనదైన ముద్రను వేసుకొని క్రీడారంగా అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. కరాటే జనార్దన్ రెడ్డి గా, జూడో జనార్దన్ రెడ్డి గా రాష్ట్రస్థాయిలో పేరు పొందిన జనార్దన్ రెడ్డి గతంలో తెలంగాణ ఒలంపిక్స్ సంఘానికి కార్యవర్గ సభ్యులుగా పని చేయగా ప్రస్తుతం సంయుక్త కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషం. అటు తెలంగాణ రాష్ట్ర జూడో సంఘానికి ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ, ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘానికి ప్రధాన కార్యదర్శిగా ఉంటూ జూడోలో రాష్ట్రవ్యాప్తంగా సరికొత్త ప్రణాళికలను తీసుకొస్తూ విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చారు. అదేవిధంగా ఉమ్మడి జిల్లా క్రీడా రంగానికి విశేష కృషిచేసి ఉమ్మడి జిల్లాను తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా నిలిచేలా తీర్చిదిద్దిన గణతను జనార్ధన్ రెడ్డి దక్కించుకున్నారు. అదేవిధంగా పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ కు చెందిన సిలివేరి మహేందర్ స్వతహాగా సీనియర్ ఖో ఖో క్రీడాకారుడిగా సుమారు పదికి పైగా జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని రజత, కాంస్య పథకాలను సాధించి జిల్లా కీర్తిని జాతీయస్థాయిలో నిలిపారు. ఖో ఖో లో తొలి ఫెడరేషన్ కప్ ను ఆడిన ఘనతను దక్కించుకున్న మహేందర్ అంచలంచలుగా జూడోలో పేరుపొంది పెద్దపెల్లి జిల్లాకు జూడో సంఘం కార్యదర్శిగా ఎదిగారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర జూడో సంఘానికి కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతున్న మహేందర్ తెలంగాణ ఒలంపిక్ సంఘానికి కార్యకర్త సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషం. అభినందించిన ఉమ్మడి జిల్లా క్రీడారంగం....తెలంగాణ ఒలంపిక్ సంఘానికి సంయుక్త కార్యదర్శిగా కరీంనగర్ కు చెందిన గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, కార్యకర్త సభ్యులుగా పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ కు చెందిన సిలివేరి మహేందర్ లు ఏకగ్రీవంగా ఎన్నికలకు కావడంతో ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షులు నందెల్లి మహిపాల్, ఉపాధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి కోశాధికారి నాగిరెడ్డి సిద్ధారెడ్డి, వివిధ జిల్లాల డివైస్ ఓలు, వివిధ క్రీడా సంఘాల రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు, వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, సీనియర్ క్రీడాకారులు, విద్యా సంస్థల అధినేతలు, క్రీడా సంఘాల చైర్మన్ లు కడారి అనంతరెడ్డి, ఊట్కూరి నరేందర్ రెడ్డి, ఈ ప్రసాద్ రావు, దాసరి శ్రీపాల్ రెడ్డి, రమణారావు మహమ్మద్ కరీం సిహెచ్ సంపత్ రావు, గిన్నె లక్ష్మణ్, వై మహేందర్ రావు, ఎండి యూనిస్ పాషా, ముత్యాల రవీందర్, అంతటి శంకరయ్య, బిట్ర శ్రీనివాస్, గెల్లు మధుకర్ యాదవ్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# నిరుద్యోగ, వైద్య, డ్రగ్స్ తదితర సమస్యల పరిష్కారంకై ఛలో అసెంబ్లీ

**పివైఎల్ జిల్లా కోశాధికారి బండి రవి ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:**




రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కోశాధికారి బండి రవి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు ఎండమావిలా మారాయని అన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి నిర్బంధం కొనసాగించిందిఎళీళీ దాని ఫలితంగా ఆ ప్రభుత్వానికి యువకులు, ప్రజలు బుద్దిచేప్పి కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టారని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యం ప్రజలకు దూరం అయిందని, ప్రైవేట్ వైద్యం భారంగా మారిందని అన్నారు. రెండు లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటి అన్నిటికి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయాలని, దీనిపై అసెంబ్లీలో చర్చ జరిపి ఉద్యోగ ఖాళీలపై శ్వేత పత్రం విడుదల చేసి భారీ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సం,, రానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించిన హామీ నీటిబుడగలా మారిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి, మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయని, 90 శాతం మంది యువత వీటి మూలంగా జీవితాలను కోల్పోతున్నారని, డ్రగ్స్, గంజాయి, మద్యం అమ్మకాలలో దేశంలో తెలంగాణ మూడో స్థానంలో ఉన్నదని అన్నారు. ఈ మూడు సమస్యలపై అసెంబ్లీలో చర్చించి పరిష్కారం చేయాలని లేకుంటే ఈ నెల 16న పివైఎల్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి చేపడుతామని హెచ్చరించారు. ఈ ముట్టడిలో యువకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ డివిజన్ నాయకులు దండి ప్రవీణ్, పెద్దింటి అశోక్ రెడ్డి, వీరబోయిన లింగయ్య, దూదిపల ప్రవీణ్, మల్సూర్ నాయక్, ముస్కుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో సమావేశంలో పాల్గొన్న జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్

ప్రజా గొంతుక డిసెంబర్ 11 నర్సంపేట




అంతర్జాతీయ మానవ హక్కుల 76వ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) రాష్ట్ర సమావేశాన్ని జగిత్యాల జిల్లా కేంద్రంలో నేషనల్ చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాలులో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హ్యూమన్ రైట్స్ కేంద్ర సమాచార హక్కు మాజీ కమిషనర్ నల్సార్ న్యాయ విద్యాలయం డీన్ మాడభూషి శ్రీధర్ హాజరయ్యారు. ఈ సమావేశానికి వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గం నుండి దాదాపు 22 మంది కమిటీ సభ్యులు హాజరయ్యారు వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భేగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ చట్టాలు – హక్కులు సాధించే విధానాలను ప్రతి ఒక్కరికి వివరించి ఆ హక్కులను ఎదురుగా ప్రశ్నించినప్పుడే మనకు మనం చట్టపరమైన హక్కులను సాధించుకోగలమని అన్నారు. మానవ హక్కులను ఉల్లంఘించకుండా పరిరక్షించడం ప్రభుత్వాల బాధ్యత అని సామాజిక హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషిచేసి మానవ హక్కులను కాపాడాలని పిలుపునిచ్చారు. మానవ హక్కుల కార్యకర్తలు అంటే ప్రభుత్వానికి సమాజానికి వ్యతిరేకం కాదు అనేఉ భావన ఉండకూడదని సమాజంలో రాజ్యాంగబద్ధంగా ఏర్పాటు చేయబడిన సమాచార హక్కు చట్టాన్ని సద్వినియం చేసుకొని న్యాయం కోసం పోరాడడమే జాతీయ మానవ హక్కుల పోరాటమని మానవ హక్కుల పరిరక్షణ కోసం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) లో పని చేయడానికి కలిసి రావాలని ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ కోరడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్లు భేతి విశ్వబంధు (భాస్కర్), భూక్య బద్రు, జిల్లా సెక్రటరీలు పసుల అశోక్ కుమార్, గాదగోని బిక్షపతి, బాదావత్ వీరు, జిల్లా మహిళా సెక్రటరీ బండి విజయ, జిల్లా ఈసీ మెంబర్లు మద్దెల శ్యాం కుమార్, కాసుల లక్ష్మణాచారి, దుగ్గొండి మండల సెక్రెటరీ జన్ను బాబు, చెన్నారావుపేట మండలం మహిళా చైర్మన్ ముంజ లక్ష్మి, మండల జనరల్ సెక్రెటరీ కారుపోతుల శ్రీదేవి, మండల మహిళా సెక్రటరీ పింగిలి రూప, నర్సంపేట పట్టణ కార్యదర్శి గోపగాని నాగరాజు పాల్గొన్నారు.

# మానవుల జీవన విధానాన్ని మార్చే గ్రంథం భగవద్గీత. ఘనంగా గీతా జయంతి వేడుకలు

**ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్**



గీత జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సుల్తానాబాద్ వికాస తరంగిణి శాఖ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వేణు గోపాల స్వామి వారి ఆలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భగవద్గీత గ్రంథాలకు పూజలు చేసి గీత పారాయణాన్ని మహిళలంతా కలిసి సామూహికంగా నిర్వహించారు... ప్రతి ఒక్కరూ కుల మతాలకు అతీతంగా భగవద్గీతను పారాయణం చేయవచ్చని ఇది మతాలకు కులాలకు అతీతంగా ఉంటూ మానవుల జీవన విధానాన్ని సక్రమ మార్గాన్ని జీవిత ఔన్నత్యాన్ని చాటి చెపుతుందని వికాస తరంగిణి సుల్తానాబాద్ శాఖ అధ్యక్షులు సాదుల సుగుణాకర్, మహిళా ప్రతినిధులు పల్లా సదాలక్ష్మి, రాజమణి, కొమురవెల్లి లత, నగునూరి లక్ష్మి, ఐతు మానస తదితరులు అన్నారు.. భగవద్గీతను కొన్ని సందరాల్లోనే గుర్తు చేసుకోవడం ఒక తప్పుడు ఆనవాయితీగా కొనసాగుతుందని అలా కాకుండా ఇది నిత్య పారాయణం చేసే ఒక మంచి గ్రంథమని వారు సూచించారు అనంతరం భక్తులకు పండ్ల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొదిల్లా రమేష్, ఎస్ఎంసి వనజ,పల్లా లలిత,,లెక్కల పల్లవి, యాంశాని రమాదేవి, వసుధ, ధనలక్ష్మి, వసంత సంతోషిని, విజయ ,కాసం లిఖిత ,సౌమ్య ప్రసాద్, రేవతి తదితరులు పాల్గొన్నారు.

# గీత జయంతి మహోత్సవం



ప్రజా గొంతుక పెబ్బేరు

పెబ్బేరు పట్టణంలో నీ వేణుగోపాల స్వామి ఆలయంలో,బుధవారం గీత జయంతి ఉత్సవాలను, వేణుగోపాల స్వామి ఆలయ,భూ పరిరక్షణ సమితిఆధ్వర్యంలో,ఘనంగా నిర్వహించారు. వేణుగోపాల స్వామి వారికి,అభిషేకాలు, అష్టోత్తరాలు,ప్రత్యేక పూజలు,గీత పారాయణం నిర్వహించారు.ఆలయంలో భక్తులు స్వామి వారిని, దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు,అందజేశారు. ఆలయ ఆవరణలో,జమ్మి మొక్కను నాటారు.సాయంత్రం ఆలయంలో, శివ మారుతి భజనమండలి, అయ్యప్ప స్వామి,భజన మండలి,ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం,భక్తులకు అల్పాహార, వితరణ కార్యక్రమాన్ని, ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో, గోపాలస్వామి, ఆలయ భూ పరిరక్షణ సమితి సభ్యులు, హిందూ జాగ  ృతం సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సూర్యాపేట సమైఖ్య క్రిస్మస్

సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు, ఎంత మనోహరము!
ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్11) సూర్యాపేట:





స్థానిక మన్నా చర్చ్ బిషప్ డా సాల్మాన్ రాజు నివాసం లో సూర్యాపేట పాస్టర్స్ పెలోషిఫ్ గౌరవ సలహాదారులు బిషప్ సాల్మన్ రాజు ఆధ్వర్యంలో సూర్యాపేట సమైఖ్య క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేసి స్విట్స్ పంచిపెట్టున్నారు. అనంతరం బిషప్ సాల్మాన్ రాజు సూర్యాపేట పట్టణ నియోజకవర్గ ప్రముఖ దైవజనులందరికి పూల బొకే, శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా రెవ. డా. యం. ప్రభుదాసు (బాప్టిస్ట్ చర్చ్ సూర్యాపేట )మాట్లాడుతూ సమస్థలు, సంఘ, పెలోషిఫ్ ల బేధములు లేకుండా సమిష్టి తో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా క్రీస్తూ ప్రేమను చాటలని, సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు! ఎంత మనోహరము!అనీ అన్నారు. ఈ కార్యక్రమం లో రెవ. డా శాంసంగ్ మామిడి,రెవ. డా జాన్ మార్కు,రెవ. బి. జవహర్ పాల్,బిషప్ దుర్గం ప్రభాకర్,బ్రదర్ యం. ప్రభుదాస్,రెవ. ఇంజమూరి గాబ్రియేల్, రెవ. మిట్టగడుపుల హోజర్య, బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు,రెవ. జి. బాలాజీ నాయక్,రెవ. జి. బాబురావు, రెవ. డా. ధరవత్ లాకు నాయక్, రెవ. డా పంది మార్కు, పాస్టర్ యం రూబెన్ తదితరులు పాల్గొన్నారు



# దశదిన కర్మకు హాజరైన కేడల ప్రసాద్ వారి మిత్రబ  ృందం

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:

రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ పరపతి సంఘం అధ్యక్షుడు పోలెపాక రాజు మాత  ృమూర్తి వెంకట లక్ష్మి దశదిన ఖర్మ కార్యక్రమంలో హాజరైన రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ మిత్రులతో డాక్టర్ కేడల ప్రసాద్ పటేల్.ఈ కార్యక్రమంలో కక్కెర్ల సదానందం,కలువల వెంకన్న,బుల్లెట్ భాస్కర్,సూరత్ భాస్కర్,ఎల్ కుమార్,ఈగ రాజు,ఐతమ్ నగేష్,మార్థ సుభాష్,జువ్వజి సాగర్,కలకోట్ల సాగర్,మైదం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ నియామకం



ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

సుల్తానాబాద్ కోర్టు సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ గా సీనియర్ న్యాయవాది నేరెళ్ళ శంకరయ్య ను నియమిస్తూ పెద్దపల్లి జిల్లా జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం సుల్తానాబాద్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ సమక్షంలో శంకరయ్య పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందఠరేగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జి గణేష్ తో కలిసి పలువురు న్యాయవాదులు శంకరయ్య ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, కార్యదర్శి జోగుల రమేష్, ఏజీపీ దూడం ఆంజనేయులు , పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా అభిషేక మహోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



సుల్తానాబాద్ మండల కేంద్రంలోని నీరుకుల్ల రోడ్డులో కొలువున్న శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం స్వామివారి మూల విరాట్టుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అభిషేక మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందఠరేగా అర్చకులు సుంపటం కార్తీక్ ఆచార్యుల సారధ్యంలో అయ్యప్ప స్వామి నామస్మరణ, సంకీర్తనలతో శరణు ఘోష చేస్తూ స్వామివారికి పంచామ  ృత సహిత ఫలాభిషేకం, అలంకారం, పుష్పార్చన, ధూప దీప నైవేద్యం, మహా హారతి, మంత్రపుష్పం గావించిన అనంతరం భక్తులకు ఆశీర్వాదం, తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, అయ్యప్ప మాలాధారులు, దేవాలయ అభివ  ృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చిన్న నాటి మిత్రుడి కుటుంబానికి బియ్యం,ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ మేడారపు సుధాకర్,పట్టణ, యువజన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:





పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల ఆదేశానుసారం తెలంగాణ విద్యార్థి,నిరుద్యోగ జేఏసి రాష్ట్ర కన్వీనర్,కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ మేడారపు సుధాకర్ తన చిన్న నాటి మిత్రుడైన పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన మ  ృతుడు కన్నెబోయిన(నాంపల్లి)రమేష్ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మ  ృతి చెందగా రమేష్ భార్య అనితను పరామర్శించి 50 కేజీల బియ్యం %ఎ% ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కమ్మగాని మహేష్ గౌడ్,మండల కాంగ్రెస్ నాయకులు కామారపు సునీల్,ఆకుల నాగరాజు,గాంధారి శ్రీను,సోషల్ మీడియా మండల ఇంచార్జ్ గజ్జి జనార్ధన్,జంపాల క  ృష?,దేశబోయిన ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన సీఎం కప్ పోటీలు. బహుమతులు అందజేసిన మున్సిపల్ చైర్ పర్సన్.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్



ముగిసిన సుల్తానాబాద్ మున్సిపల్ ,మండల స్థాయి సీఎం కప్.క్రీడా పోటీలు ముగింపు కార్యక్రమంలో పాల్గొని గెలిచిన క్రీడాకారులకు బహుమతులను అందజేసిన మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు , స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, అమీర్ శెట్టి తిరుపతి. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, మండల ఇంచార్జ్ ప్రణయ్, వెంకటేష్ సంధ్య ఆసియా,సత్యం, ఇక్బాల్, శివ, అజ్జు, సతీష్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎంఆర్ఒ,ఎంపీడీవో, ఎంఈఓ

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి క  ృష? యాదవ్





దోమ మండల పరిధిలోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించా లని ఎంఈవో వెంకట్ , ఎంపీడీవో మహేష్ బాబు ,ఎంఆర్ఒ పురుషోత్తం . మండలంలోని ఉన్నత పాఠశాల దిర్సంపల్లి లో బుధవారం వారు ఆకస్మి కంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి వారు భోజనం చేశారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ విద్యా ర్థులకు మెనూ ప్రకారం క్వాలిటీతో కూడిన మధ్యాహ్న భోజనం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు, మధ్యాహ్న భోజన నిర్వహకులకు సూచించారు. మధ్యాహ్న భోజన విషయంలో ఎలాంటి ఘటనలు చోటుచేసుకున్నా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. అనంతరం రైస్ బ్యాగు లను పరిశీలించి వారు బియ్యం నాణ్యతను మరియు పాఠశాలలో పలు రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల %అ/ఀ% హెచ్ఎం ,టీచర్లు , విద్యార్థుల పాల్గొన్నారు ఎమ్మార్వో పురుషోత్తం , ఎంపీడీవో మహేష్ బాబు , ఎంఈఓ వెంకట్ , సందర్శించి భోజనంచేసి విద్యార్థులకు రుచికరమైన భోజనాలు ఇవ్వాలన్నారు..

# పెబ్బేరులో క్రీడోత్సవ కార్యక్రమం

ప్రజా గొంతుక పెబ్బేరు

పెబ్బేరు మున్సిపల్ క్రీడా మైదానం నందు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సీఎం సి యు పి మండల స్థాయి క్రీడోత్సవాల కార్యక్రమం లో పాల్గొని ప్రారంభించిన, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, పట్టణ ఎస్సై, ఎంపీడీవో, ఎం ఈ ఓ, నోడల్ అధికారి, పి డి పి ఎఫ్ టి లు, పట్టణ నాయకులు, పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల క్రీడాకారులు పాల్గొన్నారు.



# కొత్తపల్లి గ్రామంలో గీతా యజ్ఞం

మాజీ సర్పంచ్ రాములు ఆశ్రమం నిర్వాహణలో
ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి క  ృష? యాదవ్

దోమ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామం లో గీతా జయంతిని పురస్కరించుకొని మాజీ సర్పంచ్ కుంట రాములు వారి ఆశ్రమం దగ్గర గీతా యజ్ఞం నిర్వహించారు. గీతా పారాయణం, విషు? సహస్ర నామాలు, హనుమాన్ చాలీసా స్తోత్రాలు పటించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు క  ృష? స్వామి గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోజు గీతా చదివి మీ రాతను మార్చుకోండి అని చెప్పారు అదేవిదంగా వారు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరు తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. గోమాతను రక్సించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు తెలిపారు. ప్రతి సంవత్సరం రాములు ఈ కార్యక్రమం నిర్వహించినందుకు గాను వారిని వారి కుటుంబాన్ని అభినందించారు.. కార్యక్రమం లో భక్తులు, ప్రవచన కర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..



## నూతన దంపతులను ఆశీర్వదించిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి



ప్రజా గొంతుక డిసెంబర్ 11 దుగ్గొండి

దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కడివండి లింగాచారి కవిత గార్ల పుత్రిక లిహారిక-శ్రీకాంత్ ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చెల్పూరి రాజు, మండల సీనియర్ నాయకులు ఏరుకొండ కరా?కర్, బొమ్మగాని రమేష్, పొగాకు దేవేందర్, మండల యువ నాయకులు పొగాకు విగ్నేష్ గౌడ్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ బత్తుల నాగరాజు, ఐలాపురం హైగ్రీవచారి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత బుంగ సతీష్

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డ్ అందుకున్న బుంగ సతీష్ మాట్లాడుతూ 2019- 2020 సంవత్సరంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా నందు యాదాద్రి భువనగిరి జిల్లా నేషనల్ యూత్ వాలంటరీగా ఎంపికై ఎన్నో యువజన సంఘాలు ఏర్పాటుచేసి యువతకు అన్ని విషయాలు తెలియపరుస్తూ యువత ఏ విధంగా ఉండాలి అనే విషయాలపై మంచి సమాచారం అందిస్తూ స్వఛరేద కార్యక్రమాల్లో పాల్గొని నేడు న్యూఢిల్లీలో పంచశీల ఆశ్రయం మురారి బైపాస్ నందు భారతీయ దళిత సాహిత్య అకాడమీ నేషనల్ అధ్యక్షులు సమనక్షర్ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునిపంపుల తుమ్మబావిగూడెం గ్రామానికి చెందిన బుంగ సతీష్ కు నేషనల్ ఫెలోషిప్ అవార్డు రావడం నేషనల్ సోషల్ వర్కర్ గా ఇవ్వడం జరిగింది అతను మాట్లాడుతూ ఈ అవార్డు రావడం నాకు చాలా సంతోషమని తన మాటల్లో తెలిపారు.



## ఎస్సీ వర్గీకరణ రద్దు చేయాలని జ్యుడీషియల్ కమిషన్ కు వినతిపత్రం అందజేత.

యాదాద్రి భువనగిరి డిసెంబర్ 11 ప్రజా గొంతుక ప్రతినిధి.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల మాల మహానాడు కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన జ్యుడిషియల్ ఏకసభ్య విచారణ కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్ కి బుధవారం. నల్గొండ.జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణ రద్దు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరమండ్ల యాదగిరి మాల మహానాడు మండల కార్యదర్శి కాశమల్ల శేఖర్, సహాయ కార్యదర్శి కట్ట సురేష్ గోపరాజుపల్లి జై భీమ్ సేన అధ్యక్షులు వల్లమల్ల రత్నయ్య ఆర్గనైజర్ సెక్రెటరీ నీలం నరేందర్ గుజ్జ మల్లేశం, నారమళ్ళ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## డ్రీం ఫర్ గుడ్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థుల కు ఉచితంగా అల్పాహారం : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, ప్రతినిధి డిసెంబర్ 11 (ప్రజాగొంతుక ) :



మాదాపూర్ డివిజన్ గోకుల్ ప్లాట్స్ లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థుల కు డ్రీం ఫర్ గుడ్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచితంగా ఉదయం పూట అల్పాహారం( బ్రేక్ ఫాస్ట్ ) అందించే కార్యక్రమాన్ని బుధవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ సంస్థ నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చిన్న పిల్లలకు అల్పాహారం అందించేందుకు డ్రీం ఫర్ గుడ్ సొసైటీ వారు ముందుకు రావడం అభినందనీయమన్నారు.పిల్లలు ఉదయం పూట ఇంటి దగ్గర తినకుండా రావడంతో ఆకలితో స్కూల్ కి వచ్చి ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు సరిగ్గా వినకుండా చాలా ఇబ్బంది పడుతుంటారని, అంతే కాకుండా సరైన పోషకాలు అందకుండా అర్థాకలితో అలమటిస్తుంటారని, అటువంటి వారికి ఇది ఎంతో ఉపయోగం కలుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు చక్కగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర గుడ్ల శ్రీనివాస్ యాదవ్ తో పాటు డ్రీం ఫర్ గుడ్ సొసైటీ వ్యవస్థాపకురాలు చావా అరుణ, సభ్యులు కళ్యాణి, పద్మావతి, విజయలక్ష్మి, ఏఐజీ డాక్టర్స్ కళ్యాణ్, రోహిత్ తో పాటు కాలనీ వాసులు బ్రిక్ శ్రీను, గుమ్మడి శ్రీను, సాంబయ్య, పితాని శ్రీనివాస్, గొర్రెపాటి వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ,ఎస్టీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ: డిసెంబర్:11



సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు ఆధారంగా ఎస్సీ,ఎస్టీ వర్గీకరణను రాష్ట్రంలో అమలు చేయాలని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంగం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు మానుపాటి బిక్షమయ్య డిమాండ్ చేశారు.ఈ మేరకు ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ విచారణకు ఏర్పాటుచేసిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీం అక్తర్ ను బుదవారం నల్గొండ లో కలిసి వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ వర్గీకరణను వెంటనే తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాల్సిన అవసరం ఉదన్నారు వర్గీకరణ ద్వారానే ఎస్సీ,ఎస్టీ లలోని అన్ని ఉప కులాలకు లబ్ధి చేకూరుతుందన్నారుతెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి వెలుగు రమేష్ జిల్లా నాయకులు మానుపటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి చెరువులో పడిన కారు శుభకార్యానికి వచ్చి మృత్యువాత పడ్డ యువకుడు

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 11 నర్సంపేట



నర్సంపేటలో విషాద ఘటన చోటు చేసుకుంది. పెళ్లికి వచ్చిన ఓ యువకుడు మృత్యువాత పడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. మహబూబాబాద్ జిల్లా నర్సింహుల పేటకు చెందిన ముగ్గురు యువకులు నర్సంపేటలోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగే వివాహ వేడుకకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కారులో నర్సంపేటలోని మాదన్న పేట చెరువు వైపు వెళ్లారు. ఈ క్రమంలో చెరువు మత్తడి వద్ద కారు అదుపు తప్పి చెరువులో పడిపోయినట్లు సమాచారం. గమనించిన స్థానికులు ఇద్దరిని కాపాడారు. మరో యువకుడి మృతి చెందాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బైక్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ దన్యవాదాలు.


ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్



భారతీయ జనతా పార్టీ రాష్ట్రశాఖ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గడచిన సంవత్సరం కాలంలో నెరవేర్చని హామీలను 6గ్యారంటీల వైఫల్యాలను ప్రశ్నిస్తూ,బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్యక్షతన సుల్తానాబాద్ లోని శాస్త్రినగర్ హనుమాన్ దేవాలయం నుండి పెద్దపల్లి వరకు భారీ బైక్ ర్యాలీతో నిరసన కార్యక్రమము విజయవంతం అవడంతో బిజెపి శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దుగ్యాల ప్రదీప్ కుమార్,అభ్యర్థి గొమాస శ్రీనివాస్ గొట్టిముక్కల సురేష్ రెడ్డి, కందుల సంధ్యారాణి,సోమారపు లావణ్య ,పెద్దపల్లి నియోజక వర్గంలోని స్వచ్ఛందంగా పాల్గొన్న అన్ని మండల అధ్యక్షులకు, రాష్ట్ర,జిల్లా నాయకులకు, అసెంబ్లీ కన్వీనర్లు, మండల ఇన్చార్జీలు, ప్రధానకార్యదర్శులు, మోర్చల నాయకులు, బిజెపి కార్యకర్తలు, హిందూ బంధువులకు స్వచ్ఛందంగా భారీ బైక్ ర్యాలీలో పాల్గొనీ విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ పేరుపేరున సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు ధన్యవాదాలు తెలిపారు.

## అన్నప్రసాద వితరణకు సహకరించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జున సాగర్ నియోజక వర్గం: డిసెంబర్:11




నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి సాగర్ మండలం,రంగుండ్ల ఆంజనేయ స్వాములకు బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడవ రోజు సమ్మాన్ కార్యక్రమంలో భాగంగా స్వాములకు అన్నప్రసాద వితరణ (అన్నదానం)కార్యక్రమం నిర్వహించడం జరిగింది.బుసిరెడ్డి పాండురంగారెడ్డి పిలుపు మేరకు స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది.అన్నదాత సుఖీభవ అంటూ స్వాములు అందరూ బుసిరెడ్డి పాండురంగారెడ్డి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలతో తూలనాడాలని కోరుకున్నారుఈ కార్యక్రమంలో రంగుండ్ల తండా స్వాములు డి.సర్ధార్ గురుస్వామి,బాలు స్వామి, రాంబాబు స్వామి,సత్యనారి స్వామి,మంగు బుడియాబాపు, వీరస్వామి, ముని స్వామి,వినోద్,హరి,పాండు మరియు రంగుండ్ల బుసిరెడ్డి యువసేన అధ్యక్షుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు...

## మోహన్ బాబు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

టి యు డబ్ల్యూ జే ఐజేయు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు

ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్11) సూర్యాపేట:



కవరేజ్ కి వెళ్ళిన మీడియా ప్రతినిధులపై అకారణంగా దాడి చేసి గాయపరిచి అసభ్య పదజాలంతో దూషించిన సినీ నటుడు మంచు మోహన్ బాబు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ అనుబంధం)సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శన చేసి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు వినతి పత్రం సమర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వృత్తి బాధ్యతగా కవరేజ్ కి వెళ్లిన మీడియా ప్రతినిధులను దూషించి దాడి చేయడం హేయమైన చర్య అని ఆయన అభివర్ణించారు. ఒక సీనియర్ నటుడుగా పద్మశ్రీ అవార్డు పొందిన నటుడు మోహన్ బాబు ప్రతి విషయంలో ఓర్పు వహించాలని ఆయన వివరించారు. కుటుంబంలోనే పరస్పర వివాదాలను పరిష్కరించుకోలేక బయటకు వచ్చారని, అలాంటప్పుడు ఒక సెలబ్రిటీ విషయంలో ఏమి జరుగుతుందని ఆదుర్దా సమాజానికి తెలియజెప్పే బాధ్యత మీడియాపై ఉంటుందన్నారు. సమన్వయ లోపం లేక కుటుంబ విషయాలను బహిర్గతం చేసుకున్న మోహన్ బాబు మరింత దుందుడుకుగా వ్యవహరించి కవరేజ్ కి వచ్చిన టీవీ9 ప్రతినిధి రంజిత్ తో పాటు ఎన్టీవీ, ఈటీవీ ప్రతినిధులపై కూడా దాడి చేయడం సిగ్గుచేటు అని, ఇలాంటి తలవొంపులు తెచ్చే విషయాల పట్ల మోహన్ బాబు ఓర్పుతో వ్యవహరించాల్సి నీ మంచి మనసు ఉండాల్సి ఉండేదని ఆయన హితవు పలికారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మీడియా స్వేచ్ఛను హరిస్తూ మీడియా ప్రజలపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. వృత్తి నిర్వహణలో ఉన్న జర్నలిస్టుల పట్ల దాడులు జరిగితే సంబంధిత వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించేలా చట్టంలో మార్పులు తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మీడియాపై దాడులు చేసిన వారిని సభ్య సమాజం నిలదీయాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను తీసుకువచ్చి మీడియా వారిపై దాడి చేసిన వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఇంకా టి యు డబ్ల్యూ జే ఐజేయు సూర్యాపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లికార్జున్ రెబ్బ విజయకుమార్ లు మాట్లాడారు. ఇంకా ఈ నిరసన ప్రదర్శన కార్యక్రమంలో విలేకరులు తండు వెంకటేష్, మధు, వేణుమాధవ్, జనార్ధన చారి, పాషా, పల్లె మణి బాబు, రామచంద్ర రాజు, వెంకటేష్, విక్రం, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి బాధ్యతలు చేపట్టిన నూతన ఎస్సైగా యం. జగన్ మోహన్



ప్రజా గొంతుక న్యూస్/ చిన్నంబావి ప్రతినిధి/డిసెంబర్ 11:-

చిన్నంబావి మండల నూతన ఎస్ఐ గా యం.జగన్ మోహన్, బాధ్యతలు స్వీకరించారు. నాగర్ కర్నూల్ ఎస్పీ ఆఫీస్ లో విఆర్ గా ఉన్న యం.జగన్ మోహన్, ట్రాన్స్ఫర్ పై చిన్నంబావి మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని అన్నారు.

# సిపిఎం పార్టీ తోనే ఉంటాము మాలోత్ సాగర్ మా నాయకుడు జక్కలోద్ది గుడిసె వాసులు

మీడియతో గోడు వెళ్లబుచ్చుకున్న గుడిసెవాసులు ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:









వరంగల్ జిల్లా,ఖిలవరంగల్ మండలం లోని జక్కలోద్ది ప్రాంతం శివారులో గల ప్రభుత్వ భూమిలో గత నాలుగు సంవత్సరాల క్రితం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వేలాదిగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న క్రమంలో గుడిసె కోసం వచ్చిన రామ సందీప్,గజ్జ చందు అను ఇద్దరు వ్యక్తులు అసెంబ్లీ ఎలక్షన్ టైమ్ లో బిఆర్ఎస్ పార్టీ వాళ్లతో చేతులు కలిపి గుడిసెల్లో కనీస వసతులు ఏర్పాటు చేస్తమని గుడిసెవాసులను నమ్మించి.గుడిసె వాసులతో సిపిఎం నాయకుల మీద అక్రమ కేసులు పెట్టించి మరియు నిర్ధాక్షంగా నిందలు వేసి సిపిఎం నాయకులను గుడిసెల్లోకి రాకుండా చేసారు.ఈ అసెంబ్లీ ఎలక్షన్ లో బిఆర్ఎస్ పరాజయం కాగానే ఇదే రామ సందీప్,గజ్జ చందు లు సిపిఐ పార్టీ లో చేరారు.అందులో వీరి ఆటలు సాగకపోయేసరికి వెంటనే పార్లమెంట్ ఎలక్షన్ టైమ్ లో కాంగ్రెస్ పార్టీ చెంతన చేరి ఇప్పుడు మేము కాంగ్రెస్ పార్టీ నాయకులం అంటు గుడిసెల్లో అక్రమాలకు పాల్పడుతున్నారు 50 చ :గజాల జాగను 100000/-లక్ష రూపాయల చొప్పున అమ్ముకొని పబ్బం గడుపుతున్నారు.అభివృద్ధి పేరిట జనాల వద్దా వసూళ్లు చేస్తున్నారు.ప్రశ్నించిన వారిని వారి అనుచరుల కీ మద్యం తాగించి మగవాళ్ళని కొట్టిస్తున్నారు. ఆడవాళ్లను నానా భూతులు తిట్టిస్తున్నారు.ఈ ఆగడాలకు తట్టుకోలేక గుడిసెలు వెయంచిన సిపిఎం పార్టీ చెంతకు చేరినట్లు గుడిసెవాసులు తెలిపారు.కావున వారు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతుంటే వారిని పార్టీ లో నుండి తొలిగించగలరని వారు పార్టీ నీ బద్నామ్ చేస్తున్నారని మంత్రివర్యులు కొండా సురేఖ మరియు ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు కోరుతున్నట్లు తెలిపారు.ఈ మార్పులో ఎవరి ప్రమేయం లేదని తెలిపారు.అధికార కాంగ్రెస్ పార్టీ కీ గుడిసెవాసులు ఎలాంటి వ్యతిరేకం కాదని తెలిపారు.అధికార కాంగ్రెస్ పార్టీ త్వరగా గుడిసెల్లో కనీస వసతులు ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు.సిపిఎం పార్టీ నాయకత్వం లోనే మాలోతు సాగర్ గారి నాయకత్వంలో ఇక నుండి గుడిసెలు కొనసాగుతాయని తెలిపారు.రామ సందీప్,గజ్జి చందు వారి అనుచరులతో గుడిసెవాసులకు ప్రాణ హాని ఉందని గుడిసెలో ఒక్క ప్రాణం పోయిన ఎవరికైన చిన్న హాని జరిగిన సందీప్ చందు లే పూర్తి బాధ్యత వహించాలని మహిళలు గుడిసెవాసులు కోరారు.

# గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలంలోని,తమ్మడపల్లి గ్రామంలో బస్ స్టాండ్ వద్ద అనుమానస్పదంగా ఉన్న వ్యక్తి ఒరిస్సా రాష్ట్రం గజపతి జిల్లా సంబల్పూర్ గ్రామానికి చెందిన నాబా కిషోర్ పాయక్ అనే వ్యక్తి నీ అదుపులోకి తీసుకొని విచారించగా అతని వద్ద 9 ప్యాకెట్లలో కూడిన 19 కేజీల ఎండు గంజాయి లభించినది. దీని విలువ మార్కెట్లో సుమారు నాలుగు లక్షల 75 వేల రూపాయలుఉంటుంది .గంజాయిని సీజ్ చేసి ముద్దాయిని అదుపులోకి తీసుకుని స్టేషన్ కు వచ్చి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని బచ్చన్నపేట ఎస్సై హమీద్ అన్నారు .ఇతడుసదరు వ్యక్తి ఒరిస్సా రాష్ట్రం నుంచి ముంబైకి గంజాయి సరఫరా చేస్తూ మార్గమధ్యంలో జనగామలో రైలులో పోలీసులను చూసి భయపడి కిందకు దిగి గుర్తుతెలియని ఆటో ఎక్కి తమ్మడి పల్లి గ్రామంలో దిగగా నమ్మదగిన సమాచారం అందుకొని పోలీసులు అరెస్టు చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం,చిన్నరామన్ చర్ల గ్రామంలో ఇటీవల మరణించిన గుండ మల్లేశం కుటుంబాని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసి, సంతాపం వ్యక్తంచేసి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించినరు. అనంతరం వారి కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటానని మనో ధైర్యం నింపారు.ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, ఇర్రి రమణారెడ్డి , గంగం సతీష్ రెడ్డి, పులిగిల్ల పూర్ణచందర్,యం.డి ఆజమ్, వడ్డేపల్లిమల్లారెడ్డి,పర్వతం మధు ప్రసాద్, గుర్రాల నర్సిరెడ్డి, బి.ఆర్.స్ గ్రామశాఖ అధ్యక్షుడు దాసరి కరుణాకర్ రెడ్డి , వంగ మల్లారెడ్డి,గుర్రాలసిద్దారెడ్డి, ఋషిగంపల చంద్రయ్య, మహేష్,బండారి అశోక్,గుండ వెంకటేష్, బాలకృష్ణ,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# “108” అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

## 108 వాహన సేవలను సద్వినియోగం చేసుకోండి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడుతున్న 108 సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో బుధవారం మండలానికి కేటాయించిన 108 వాహనాన్ని ఆయన ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ పలు ప్రమాదాల సమయాలు ప్రసవ సమయంలో గర్భిణీలను అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం రోగులను సకలంలో ఆసుపత్రులకు తరలించడంలో సిబ్బంది శ్రమ వెలకట్టలేనిందని కొనియాడారు. ప్రజలు 108 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్డెంట్ శ్రీనివాస్,డాక్టర్లు సృజన, మానస,జన్సిరెడ్డి ,108 జిల్లా మేనేజర్ మంద శ్రీనివాస్, రైతు



సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోడిగాం చంద్రారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలం మాజీ అధ్యక్షుడు కనకయ్య గౌడ్, మండల కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్, కొంది వెంకటరెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, కృష్ణంరాజు ,ఈదులకంటి ప్రతాపరెడ్డి, అజం ,పర్వతం మధు ప్రసాద్, కర్నాల వేణు, గోవర్ధన్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్రెడ్డి, మాజీ కోఆప్షన్ నెంబర్ షబ్బీర్, పట్టణ అధ్యక్షుడు గంధ మల్ల నరేందర్, సందీప్ గౌడ్, యాకం రెడ్డి, పైలట్ పంజాల రాజు, ఈఎంటి వనజ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం కమీషనర్లను నియమించాలని మినిస్టర్ కొండా సురేఖ కు వినతి

హైదరాబాద్ లో తెలంగాణ అటవీ,పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ గారిని సచివాలయం లోని ఆమె కార్యాలయంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు చంటి ముదిరాజ్ మరియు జాతీయ,రాష్ట్ర కమిటీ సభ్యులు సమాచార హక్కు చట్టం - 2005 కమిషనర్లను నియమించాలని బుదవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు ఉందన్నారు. అలాగే అతి తొందరలోనే ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి ఆర్టిఐ కమిషనర్లను నియమించేందుకు కృషి చేస్తా అన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోసం వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా, 30రోజుల్లోగా ఇవ్వ వలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచినా ఇవ్వడం లేదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్,రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

